A.P.P.S.C.
Panchayatraj Lab Assistants
Paper – II
Previous Paper (Held on 11 - 03 - 2012)

1. కిందివాటిలో ఏ శాసనం ఆంధ్రదేశంలో మౌర్య పాలనను నిరూపిస్తుంది?
   1) మాస్కి శాసనం 2) ఎర్రగుడి శాసనం
   3) భట్టిప్రోలు శాసనం 4) అమరావతి శాసనం

2. నహపాణుడి పునర్ముద్రిత నాణేలు ఎక్కువగా బయటపడిన చోటు ఏది?
   1) నాసిక్ 2) జోగల్‌తంబి 3) కార్లే 4) ఉజ్జయిని

3. 'విశుద్ధమగ్గ' అనే గ్రంథాన్ని ఎవరు రచించారు?
   1) బుద్ధఘోషుడు 2) బుద్ధపాలితుడు 3) భావవివేకుడు 4) దిన్నాగుడు

4. శాతవాహన పాలకుడిని 'రాజన్' అనే పదంతో పేర్కొన్న తొలి శాసనం ఎక్కడ లభ్యమైంది?
   1) జున్నార్ 2) నానాఘట్ 3) కార్లే 4) నాసిక్

5. శాతవాహనుల శాసనాలు ఏ భాషలో ఉన్నాయి?
   1) సంస్కృతం 2) తమిళం 3) ప్రాకృతం 4) తెలుగు

6. ఆంధ్రప్రదేశ్‌లో లభ్యమైన తొలి తామ్రశాసనం ఎవరిది?
   1) ఇక్ష్వాకులు 2) బృహత్ఫలాయనులు
   3) ఆనంద గోత్రజులు 4) శాతవాహనులు

7. మలి శాతవాహన రాజుల పేర్ల ముందున్న మాతృసంజ్ఞలు దేన్ని సూచిస్తాయి?
   1) తల్లి పేరు 2) తండ్రి గోత్రం పేరు 3) తల్లి గోత్రం పేరు 4) ఏదీకాదు

8. 'కథా సరిత్సాగరము'ను ఎవరు రచించారు?
   1) సోమదేవుడు 2) హాలుడు 3) శర్వవర్మ 4) గుణాఢ్యుడు

9. పెద్ద పెద్ద ఏకశిలా నిర్మిత స్థూపాలు ఆంధ్రలో ఎక్కడ కనిపిస్తాయి?
   1) అమరావతి 2) సంకరం 3) బావికొండ 4) శాలిహుండం

10. ఇక్ష్వాకుల పాలనలో స్త్రీలు ఎక్కువగా పోషించిన మతం?
   1) హిందూమతం 2) బౌద్ధమతం 3) జైనమతం 4) వైదిక మతం

11. అగ్రహారాలను ఎక్కువగా ఎవరికి దానం చేశారు?
   1) బ్రాహ్మణులకు 2) శూద్రులకు 3) క్షత్రియులకు 4) నాయక ప్రభువులకు

12. సుప్రసిద్ధ పంచారామాలను ఎవరి కాలంలో నిర్మించారు?

1) పల్లవులు 2) వేంగీ చాళుక్యులు 3) కాకతీయులు 4) విజయనగరాధీశులు

13. కొల్లేరు, పిష్ఠపురం ప్రాంతాల వద్ద జరిగిన యుద్ధాల్లో రెండో పులకేశి చేతుల్లో ఓడినదెవరు?

1) విష్ణుకుండినులు 2) తొలి పల్లవులు

3) దుర్జయులు 4) పితృభక్తులు

14. 'విక్రమార్జున విజయము' అనే కన్నడ గ్రంథాన్ని ఎవరు రచించారు?

1) పంపకవి 2) పొన్నకవి 3) నాగావర్మ 4) ఎవరూకాదు

15. ఆచార్య నాగార్జునుడు సంక్షేమ రాజ్య సిద్ధాంతాన్ని ఏ గ్రంథంలో వివరించాడు?

1) సుహృల్లేఖ 2) మాధ్యమిక కారిక

3) ప్రజ్ఞాపారమిత 4) రత్నావళి - రాజపరికథ

16. నన్నయకు చేదోడు వాదోడుగా ఉన్న కవి, రచయిత ఎవరు?

1) నన్నెచోడుడు 2) సోమయాజి 3) నారాయణ భట్టు 4) ఎవరూకాదు

17. జైనమతాన్ని పోషించిన తూర్పు చాళుక్య పాలకుడు ఎవరు?

1) గుణగ విజయాదిత్యుడు 2) మొదటి చాళుక్య భీముడు

3) విమలాదిత్యుడు 4) రాజరాజనరేంద్రుడు

18. బెజవాడలో కార్తికేయస్వామికి ఆలయాన్ని నిర్మించిన తూర్పు చాళుక్య పాలకుడు ఎవరు?

1) మొదటి యుద్ధమల్లుడు 2) రాజరాజ నరేంద్రుడు

3) మొదటి చాళుక్య భీముడు 4) ఏడో విజయాదిత్యుడు

19. సయాంలో లభించిన తూర్పు చాళుక్య నాణేలను ఎవరు జారీ చేశారు?

1) మొదటి శక్తివర్మ 2) రాజరాజ నరేంద్రుడు

3) దానార్ణవుడు 4) గుణగ విజయాదిత్యుడు

20. 108 శివాలయాలను నిర్మించిన ఘనత పొందిన తూర్పు చాళుక్య రాజు ఎవరు?

1) మొదటి చాళుక్య భీముడు 2) గుణగ విజయాదిత్యుడు

3) రెండో విజయాదిత్యుడు 4) రాజరాజ నరేంద్రుడు

21. ప్రసూతి వార్డుతో కూడిన పెద్ద ఆసుపత్రిని మందడం గ్రామంలో ఎవరి పాలనలో నిర్మించారు?

1) రుద్రదేవుడు 2) మహాదేవుడు 3) ప్రతాపరుద్రుడు 4) రుద్రమదేవి

22. రాజమహేంద్రవరం అనే కొత్త నగరాన్ని నిర్మించిన తూర్పుచాళుక్య రాజు ఎవరు?

1) మొదటి అమ్మరాజు 2) రెండో అమ్మరాజు

3) చాళుక్య భీముడు 4) మూడో విజయాదిత్యుడు

23. తరువోజ ఛందస్సుతో కూడిన తొలి తెలుగు పద్యం ఏ తూర్పు చాళుక్య శాసనంలో ఉంది?

1) అత్తిలి శాసనం 2) అద్దంకి శాసనం

3) ముషిణికొండ శాసనం 4) కలుచుంబర్రు శాసనం

24. 'నృత్త రత్నావళి'ని ఎవరు రచించారు?

1) గణపతిదేవుడు 2) రేచర్ల రుద్రుడు

3) జాయప సేనాని 4) ప్రోలయ నాయకుడు

25. హజరా రామాలయానికి ఉన్న మరో పేరేమిటి?

1) రామచంద్రాలయం 2) కృష్ణాలయం

3) విఠలాలయం 4) అనంతశయనాలయం

26. సుప్రసిద్ధ రామప్ప దేవాలయాన్ని నిర్మించింది ఎవరు?

1) గణపతిదేవుడు 2) రుద్రమాంబ 3) రేచర్ల రుద్రుడు 4) ప్రతాపరుద్రుడు

27. కుమారగిరి రెడ్డి ఆస్థాన నర్తకి ఎవరు?

1) మావల్దేవి 2) లకుమాదేవి 3) చందలాదేవి 4) విశ్వద

28. ఎఱ్ఱాప్రెగడ ఎవరి ఆస్థాన కవి?

1) ప్రోలయ వేమారెడ్డి 2) కుమారగిరి రెడ్డి

3) కాటయ వేమారెడ్డి 4) పెదకోమటి వేమారెడ్డి

29. గంగాదేవి గురువైన అగస్త్యుడిని ఎవరిగా గుర్తించారు?

1) విద్యారణ్యుడు 2) విద్యానాథుడు

3) విశ్వేశ్వర శివాచార్యుడు 4) క్రియాశక్తి ఆచార్యులు

30. ప్రాచీనాంధ్రదేశంలో 'కులార' అనేది ఏ కుల సంఘానికి చెందింది?

1) కుమ్మరి 2) సాలె 3) పరిమళకారులు 4) వడ్రంగి

31. క్రీ.శ. 1841లో రాబర్ట్ నోబెల్ ఆంధ్రలోని ఏ పట్టణంలో కళాశాలను నెలకొల్పాడు?

1) కాకినాడ 2) మచిలీపట్నం 3) రాజమండ్రి 4) గుంటూరు

32. తాంతియా తోపే తొలి పేరు?

1) ఆత్మారాం పాండురంగ 2) రామచంద్ర పాండురంగ

3) ఆత్మారాం తోపే 4) రామచంద్ర కృష్ణప్రసాద్

33. నవ బ్రహ్మాలయం ఎక్కడ ఉంది?

1) శ్రీశైలం 2) సిద్ధవటం 3) అలంపురం 4) అహోబిలం

34. అసఫ్ జాహీ పాలకులను ఎవరికాలం నుంచి నిజాములుగా పిలుస్తున్నారు?

1) నిజాం అలీఖాన్ 2) నిజాం ఉల్ ముల్క్ 3) అక్బర్ అలీఖాన్ 4) రెండో అసఫ్ జా

35. 'సుభద్రా కల్యాణం' ను రచించింది ఎవరు?

1) తాళ్లపాక తిమ్మక్క 2) రంగాజమ్మ 3) మధురవాణి 4) గంగాదేవి

36. 'ఆంధ్రవిద్యాపీఠ గోష్ఠి' అనే సంస్థను ఎవరు నెలకొల్పారు?

1) గాడిచర్ల హరిసర్వోత్తమరావు 2) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య

3) కొండా వెంకటప్పయ్య 4) ఎవరూ కాదు

37. పెదనందిపాడు పన్నుల నిరాకరణోద్యమ నాయకుడు ఎవరు?

1) వీరయ్య చౌదరి 2) కె. నాగేశ్వరరావు

3) టంగుటూరి ప్రకాశం 4) డి. నారాయణ రాజు

38. నిజాం స్టేట్ కమ్యూనిస్ట్ పార్టీని ఎప్పుడు నెలకొల్పారు?

1) 1931 2) 1929 3) 1930 4) 1932

39. 'వివేకవర్ధిని' పత్రికను ఎవరు ప్రారంభించారు?

1) గురజాడ అప్పారావు 2) వెంకట రంగాచార్యులు

3) కె. వీరేశలింగం పంతులు 4) కె.వెంకటరత్నం పంతులు

40. తాను రచించిన విజయనగర చరిత్రకు విస్తృత సామ్రాజ్య (ఫర్‌గాటెన్ ఎంపైర్) చరిత్ర అని పేరు పెట్టుకున్నదెవరు?

1) ఫాదర్ హీరాస్ 2) రాబర్ట్ సూవెల్

3) ఎన్. వెంకటరమణయ్య 4) కె.ఎ.ఎన్. శాస్త్రి

41. 1906లో విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలిని ఎవరు నెలకొల్పారు?

1) మహర్షి కార్వే 2) బూర్గుల రామకృష్ణారావు

3) కె. లక్ష్మణరావు 4) ఎం. హనుమంతరావు

42. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వందేమాతరం ఉద్యమం ఎప్పుడు జరిగింది?

1) 1905 2) 1907 3) 1927 4) 1938

43. 'రామచంద్ర విజయము'ను రచించింది ఎవరు? (ఆంగ్ల దినపత్రిక హిందూ నుంచి ప్రథమ బహుమతి పొందిన నవల ఇది)

1) ఉన్నవ లక్ష్మీనారాయణ 2) విశ్వనాథ సత్యనారాయణ

3) కె. లక్ష్మణరావు 4) చిలకమర్తి లక్ష్మీనరసింహం

44. మధ్యతరగతి సామాజిక జీవనానికి అద్దంపట్టే 'అసమర్థుని జీవితయాత్ర' అనే నవలను ఎవరు రచించారు?

1) గోపీచంద్ 2) రాచకొండ విశ్వనాథ శాస్త్రి

3) కె. కుటుంబరావు 4) కె. లింగరాజు

45. 'ఆంధ్రనాటక పితామహుడి'గా గుర్తింపు పొందినదెవరు?

1) తాడిపత్రి రాఘవాచార్యులు 2) స్థానం నరసింహారావు

3) కోలాచలం శ్రీనివాసరావు 4) ధర్మవరం రామకృష్ణమాచార్యులు

46. 'కృష్ణాపత్రిక' తొలి సంపాదకుడు ఎవరు?

1) పట్టాభి సీతారామయ్య
2) కొండా వెంకటప్పయ్య
3) ముట్నూరి కృష్ణారావు
4) కందుకూరి వీరేశలింగం

47. కిందివారిలో బ్రహ్మ సమాజం నుంచి 'బ్రహ్మర్షి' అని బిరుదు పొందినవారెవరు?

1) రఘుపతి వెంకటరత్నం నాయుడు
2) కె. వీరేశలింగం
3) పిఠాపురం మహారాజా
4) ఎవరూకాదు

48. వందేమాతరం ఉద్యమకాలంలో ఉపాధ్యాయ శిక్షణా కళాశాల నుంచి బహిష్కృతుడైన విద్యార్థి నాయకుడు ఎవరు?

1) గున్నేశ్వరరావు
2) రామచంద్రరావు
3) చిదంబరం పిళ్లై
4) జి. హరిసర్వోత్తమరావు

49. 1907లో మద్రాసులో జరిగిన బిపిన్ చంద్రపాల్ సభలకు అధ్యక్షత వహించింది ఎవరు?

1) భోగరాజు పట్టాభి సీతారామయ్య
2) టంగుటూరి ప్రకాశం పంతులు
3) మాడపాటి హనుమంతరావు
4) జి. హరిసర్వోత్తమరావు

50. విశాలాంధ్రను కోరుతూ 1949లో 'విశాలాంధ్ర మహాసభ' ను నెలకొల్పింది ఎవరు?

1) నీలం సంజీవరెడ్డి
2) కె.వి. రంగారెడ్డి
3) బి. గోపాలరెడ్డి
4) అయ్యదేవర కాళేశ్వరరావు

51. 'హైదరాబాద్‌ను బహుభాషా రాష్ట్రంగా కొనసాగడాన్ని ఇష్టపడుతున్నా' అని ప్రకటించిన భారత గవర్నర్ జనరల్ ఎవరు?

1) అబ్దుల్ కలాం ఆజాద్
2) గోవింద వల్లభ పంత్
3) సి. రాజగోపాలచారి
4) మౌంట్‌బాటెన్

52. ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావ సమయంలో 'జాయింట్ సెలెక్ట్ కమిటీ' మొదట ఏ పేరును సూచించింది?

1) ఆంధ్ర తెలంగాణా
2) తెలంగాణా ఆంధ్ర
3) విశాలాంధ్ర
4) ఏదీకాదు

53. పెద్దమనుషుల ఒప్పందంలో ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎవరు ప్రాతినిధ్యం వహించారు?

1) మర్రి చెన్నారెడ్డి
2) బెజవాడ గోపాలరెడ్డి
3) గౌతు లచ్చన్న
4) నీలం సంజీవరెడ్డి

54. హరిజనుల దేవాలయ ప్రవేశం కోసం నెల్లూరులో 1946 - 48 మధ్య మూడుసార్లు ఉపవాస దీక్షలు చేసిందెవరు?

1) టంగుటూరి ప్రకాశం పంతులు
2) భోగరాజు పట్టాభి సీతారామయ్య
3) రఘుపతి వెంకటరత్నం నాయుడు
4) పొట్టి శ్రీరాములు

55. హైదరాబాద్‌లోకి ఆయుధాల అక్రమ రవాణా చేస్తున్న సిడ్నీ కాటన్ ఓడను కనుక్కున్నది ఎవరు?

1) కె.ఎం. మున్షీ
2) వందేమాతరం రామచంద్రారావు
3) పి. వెంకటరామారెడ్డి
4) ఎవరూ కాదు

56. ఖాసీం రజ్వీని నిర్భయంగా విమర్శించిన 'ఇమ్రోజ్' పత్రిక సంపాదకుడు ఎవరు?

1) షోయబుల్లా ఖాన్ 2) లాయక్ అలీ 3) అబ్దుల్ రహీం 4) ఎవరూ కాదు

57. యథాతథ ఒడంబడికను అనుసరించి భారత ప్రభుత్వం హైదరాబాద్‌లో నియమించిన ఏజెంట్ జనరల్ ఎవరు?

1) జె.ఎన్. చౌదరి 2) కె.ఎం. మున్షీ 3) బి. రామకృష్ణారావు 4) ఎం.ఎ. వెల్లోడి

58. 'ఆపరేషన్ పోలో' ఎన్ని రోజుల్లో ముగిసింది?

1) 5 2) 6 3) 4 4) 10

59. తొలి హైదరాబాద్ రాజకీయ సమావేశం ఎక్కడ జరిగింది?

1) రాజమండ్రి 2) కాకినాడ 3) విజయవాడ 4) బొంబాయి

60. 'ఆంధ్ర జనసంఘం' తొలి (1922) సమావేశం ఎక్కడ జరిగింది?

1) హైదరాబాద్ 2) తెనాలి 3) విశాఖపట్నం 4) కాకినాడ

61. హైదరాబాద్‌లోని సుల్తాన్ బజార్‌లో 1947, ఆగస్టు 15న జాతీయ జెండాను ఎవరు ఎగరవేశారు?

1) స్వామి రామానంద తీర్థ
2) బూర్గుల రామకృష్ణారావు
3) జయప్రకాశ్ నారాయణ
4) కేశవరావ్ కోరట్కర్

62. 'భారతదేశంలో చేరు' ఉద్యమకాలంలో నెలకొల్పిన బెజవాడ సరిహద్దు శిబిరాన్ని నిర్వహించిందెవరు?

1) హయగ్రీవచారి
2) పి.వి. నరసింహారావు
3) కె.వి. నర్సింగరావు
4) కె.వి. రంగారెడ్డి

63. శ్రీకాకుళ సాయుధ పోరాటాన్ని ఎవరు ఆరంభించారు?

1) ఎం. అప్పలసూరి
2) డి. నాగభూషణ పట్నాయక్
3) వి. రామలింగాచారి
4) వేంపట్టు సత్యనారాయణ

64. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దులను నిర్ణయించే సమయంలో ఆంధ్ర దక్కించుకోలేని ప్రాంతం ఏది? (గంజాం జిల్లాలో సరిహద్దు నిర్ణయ కార్యక్రమం జరిగింది.)

1) మందస ఎస్టేట్ (సంస్థానం)
2) పాలకొండ ప్రాంతం
3) పర్లాకిమిడి ఎస్టేట్ (సంస్థానం)
4) పైవేవీకావు

65. 1920లో జస్టిస్ పార్టీ నాయకుడు ఎవరు?

1) త్యాగరాజ చెట్టి
2) టి.ఎం. నాయర్
3) సుబ్బరాయలు రెడ్డియార్
4) రామరాయనింగార్

66. ఎవరి రాజీనామాపత్ర సమర్పణతో 'ఆంధ్ర మహాసభ' కార్యకలాపాలు ఆగిపోయాయి?

1) సర్. విజయానంద్ 2) ఎన్.ఎం. శాస్త్రి

3) సూర్యనారాయణరావు 4) ఎవరూకాదు

67. శ్రీబాగ్ ఒడంబడికను అనుసరించి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎన్ని కేంద్రాలను నెలకొల్పాలని సూచించారు?

1) 4 2) 2 3) 3 4) 6

68. 1925లో సెలెక్ట్ కమిటీ ముందు బిల్లు పెట్టినప్పుడు ఆంధ్ర విశ్వవిద్యాలయం పేరును తెలుగు విశ్వవిద్యాలయంగా మార్చాలని ప్రతిపాదించిందెవరు?

1) రామస్వామి ముదలియార్ 2) ఎస్. సత్యమూర్తి

3) టి. మల్లేశప్ప 4) కె.వి. రెడ్డినాయుడు

69. 'ఆంధ్ర మహిళ' అనే తెలుగు మాసపత్రికను ఎవరు నెలకొల్పారు?

1) సరోజినీ నాయుడు 2) పట్టాభి సీతారామయ్య

3) దుర్గాబాయి దేశ్‌ముఖ్ 4) రఘుపతి వెంకటరత్నం నాయుడు

70. 'కవిత్వం విచారము'ను రచించినదెవరు?

1) పి.వి. నరసింహారావు 2) ఆనందాచార్యులు

3) సి.ఆర్. రెడ్డి 4) జె. కృష్ణమూర్తి

71. రైతుల్లో చైతన్యం తీసుకురావడం కోసం 'రైతు గ్రంథమాల' అనే ప్రచురణ సంస్థను నెలకొల్పింది ఎవరు?

1) పి. ఆనందాచార్యులు 2) ఎన్.జి. రంగా

3) జి. హరిసర్వోత్తమరావు 4) బి. సాంబమూర్తి

72. ఏటా వచ్చే వరదల బెడద నుంచి హైదరాబాద్‌ను కాపాడటానికి హైదరాబాద్ ప్రభుత్వం ఎవరి సేవలను వినియోగించుకుంది?

1) ఆర్థర్ కాటన్ 2) కె.ఎల్. రావు 3) ఎం. విశ్వేశ్వరయ్య 4) వీరెవరూ కాదు

73. హైదరాబాద్ రాష్ట్రంలో జరిగిన స్వాతంత్రోద్యమాన్ని వివరిస్తూ 'ది ఎండ్ ఆఫ్ మాన్ ఇరా' అనే గ్రంథాన్ని ఎవరు రచించారు?

1) జయప్రకాశ్ నారాయణ 2) రామానంద తీర్థ

3) పి.వి. నరసింహారావు 4) కె.ఎం. మున్షీ

74. హైదరాబాద్ సమస్యను భద్రతా సమితికి నివేదించడానికి పంపిన ప్రతినిధుల సంఘానికి నాయకత్వం వహించిందెవరు?

1) మొయిన్ నవాజ్ జంగ్ 2) మూమిన్ ఖాన్

3) లాయక్ అలీ 4) జఫరుల్లా ఖాన్

75. ఆంగ్లంలో 'సవరమాన్యువల్' ను ఎవరు రచించారు?

1) విశ్వనాథ సత్యనారాయణ
2) గురజాడ అప్పారావు
3) గిడుగు వెంకటరామమూర్తి
4) రాయప్రోలు సుబ్బారావు

76. భారత రాజ్యాంగ పీఠికలోని అంశాలు -

1) చట్టంలోని అంశాలపై ఆధారపడవు
2) చట్టంలోని అంశాలపై ఆధారపడతాయి
3) అధికరణలపై కొంత వరకు ఆధారపడతాయి
4) పైవేవీకావు

77. రాజ్యాంగం ప్రకారం న్యాయం అంటే-

1) సాంఘిక - ఆర్థిక న్యాయం
2) రాజకీయ - ఆర్థిక న్యాయం
3) పంచిపెట్టే న్యాయం
4) సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం

78. భారత రాజ్యాంగాన్ని ఎప్పుడు ఆమోదించారు?

1) 26 - 10 - 1948
2) 26 - 01 - 1950
3) 26 - 11 - 1949
4) 15 - 08 - 1947

79. భారతదేశం 'సార్వభౌమ, సాంఘిక, మతాతీత ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యం' - ఎవరిచేత?

1) దిగువ సభ సభ్యుల చేత
2) ప్రజల చేత
3) ఎగువ సభ సభ్యుల చేత
4) రాష్ట్ర సభల చేత

80. సర్వసత్తాక సార్వభౌమాధికారం ఎవరికి ఉంటుంది?

1) దేశాన్ని పరిపాలించేవారికి
2) కేంద్ర చట్టసభకు
3) రాష్ట్రాలను పరిపాలించేవారికి
4) భారతదేశ ప్రజలకు

81. దేశాన్ని పరిపాలించే అధికారం రాజ్యాంగం ఎవరికి కల్పించింది?

1) కేంద్ర మంత్రిమండలి
2) రాష్ట్రాల అంతరంగ సభ
3) రాష్ట్రపతి
4) ప్రధానమంత్రి

82. భారత్ అంటే-

1) రాష్ట్రాలను కలపడం
2) రాష్ట్రాల సంయోగం
3) రాష్ట్రాల సహవాసం
4) రాష్ట్రాల కట్టుబాటు లేదా అవగాహన

83. ప్రత్యేక పరిస్థితుల్లో భారతదేశ స్వభావం -

1) ఫెడరల్ వ్యవస్థ
2) ఫెడరల్‌ను పోలిన వ్యవస్థ
3) రాష్ట్రాలపై ఆధారపడే వ్యవస్థ
4) సంపూర్ణ అధికారాలుండే కేంద్ర వ్యవస్థ

84. రాజ్యాంగం ప్రకారం కొత్త రాష్ట్రాన్ని ఎలా ఏర్పాటు చేస్తారు?

1) కనీస ఆధిక్యతతో చట్టం చేయడం
2) అందరి అంగీకారంతో చట్టం చేయడం
3) అధిక ఆధిక్యతతో చట్టం చేయడం
4) 2/3 ఆధిక్యతతతో చట్టం చేయడం

85. రాజ్యాంగ తత్వాన్ని ఎందులో పొందుపరిచారు?

1) ప్రాథమిక హక్కులు 2) ఆదేశిక సూత్రాలు

3) పీఠిక 4) స్వేచ్ఛా న్యాయవ్యవస్థ

86. రాష్ట్ర విభజన కింది ఏ రాజ్యాంగ సూత్రానికి విరుద్ధం?

1) న్యాయం 2) స్వేచ్ఛ

3) సమానత్వం 4) ఐకమత్యం, అన్యోన్యత

87. బెరుబెరి కేసులో సుప్రీంకోర్టు కింది ఏ అంశాన్ని రాజ్యాంగంలో భాగం కాదని తెలియజేసింది?

1) షెడ్యూల్ 2) ప్రాథమిక బాధ్యతలు

3) పీఠిక 4) ప్రాథమిక హక్కులు

88. భారతదేశంలోని ఏదైనా భూభాగాన్ని వేరే దేశానికి ఏ విధంగా కేటాయించవచ్చు?

1) చట్టం ద్వారా 2) రాజ్యాంగ సవరణ ద్వారా

3) రాష్ట్రపతి అనుమతితో 4) సుప్రీంకోర్టు

89. 42వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు ప్రధానమంత్రిగా ఉన్నదెవరు?

1) జవహర్‌లాల్ నెహ్రూ 2) ఇందిరా గాంధీ

3) మొరార్జీ దేశాయ్ 4) మన్మోహన్ సింగ్

90. ఆదేశిక సూత్రాల అమలు కోసం చట్టం చేసినట్లు పార్లమెంటు ప్రకటించినప్పటికీ ఆ చట్టాన్ని -

1) కోర్టులో ప్రశ్నించవచ్చు 2) ప్రశ్నించరాదు

3) రాజ్యాంగ పరిధిలోనిదిగా చెప్పవచ్చు 4) పైవేవీకావు

91. రాజ్యాంగంలో సాంఘిక, ఆర్థిక సంక్షేమం ఉన్న అధికరణ

1) 39 (ఎ), (బి) 2) 39 (బి), (సి) 3) 39 (సి), (డి) 4) 39 (డి), (ఇ)

92. భారతదేశంలోని ఏదైనా రాష్ట్రం పేరును ఏ విధంగా మారుస్తారు?

1) రాష్ట్ర ప్రకటన ద్వారా 2) రాష్ట్రపతి ప్రకటనతో

3) చట్టం ద్వారా 4) అన్ని రాష్ట్రాల ఆమోదంతో

93. డబ్బుకు సంబంధించిన బిల్లు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?

1) పార్లమెంటు 2) దిగువ సభ 3) రాష్ట్రసభ 4) ఎగువ సభ

94. రాష్ట్రపతికి శాసనాధికారాన్ని రాజ్యాంగంలోని ఏ అధికరణ కల్పిస్తుంది?

1) 213 2) 212 3) 121 4) 123

95. రాజ్యాంగంలో 14వ అధికరణ ద్వారా పొందే హక్కు-

1) ప్రత్యేకించి చట్టం చేయడం 2) ఆమోదయోగ్యమైన విభజన

3) సంక్షేమ చట్టం 4) సాంఘిక ఆర్థిక చట్టం

96. చట్టాలను సమానంగా రక్షించే హక్కు అంటే ఏమిటి?

1) దేనినైనా రక్షించడం 2) అసమానత్వం

3) సంపూర్ణ న్యాయం చేయడం 4) ప్రత్యేక రక్షణ

97. కిందివాటిలో వేటిపై ప్రాథమిక హక్కు వర్తించదు?

1) ప్రభుత్వంపై 2) ప్రభుత్వ సంబంధంలేని వాటిపై

3) ప్రజలకు సంబంధించిన వాటిపై 4) న్యాయస్థాన చర్యలపై

98. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాజ్యాంగ గ్రహణం అంటే-

1) ప్రైవేటు చట్టం 2) పబ్లిక్ చట్టాలు

3) రాజ్యాంగానికి ముందు చేసిన చట్టాలు 4) రాజ్యాంగం తర్వాత చట్టాలు

99. జాతీయ విపత్తు సమయంలో రాజ్యాంగంలోని కింది ఏ అధికరణలను తాత్కాలికంగా ఉపసంహరించవచ్చు?

1) 20, 21 2) 21, 22 3) 20, 19 4) 14, 15

100. రాజ్యాంగంలో పొందుపరచని హక్కులు ఎవరికి సంక్రమిస్తాయి?

1) రాష్ట్ర సభలకు 2) సుప్రీంకోర్టుకు 2) రాష్ట్రపతికి 4) పార్లమెంటుకు

101. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఖర్చులను ఎవరు భరించాలి?

1) కేంద్ర బడ్జెట్ 2) భారత ప్రభుత్వ నిధి

3) రాష్ట్ర బడ్జెట్ 4) మనీ బిల్లు

102. ప్రాథమిక హక్కులే కాకుండా మిగతా హక్కులను కూడా ఏ అధికరణ ద్వారా ప్రశ్నించవచ్చు?

1) 32 2) 136 3) 226 4) 131

103. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు అధిక హక్కులను ఏ విధంగా కల్పించవచ్చు?

1) చట్టసభ చర్యల ద్వారా 2) రాజ్యాంగ సవరణ ద్వారా

3) పార్లమెంటు చట్టం ద్వారా 4) రాష్ట్రపతి ఆమోదం ద్వారా

104. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవీ విరమణ వయసు ఎన్నేళ్లు?

1) 60 2) 62 3) 63 4) 65

105. సుప్రీంకోర్టు అధికారాలను ఇతర కోర్టులకు ఏ విధంగా సంక్రమింపజేయవచ్చు?

1) రాజ్యాంగ సవరణ ద్వారా 2) పార్లమెంటు చట్టం ద్వారా

3) రాష్ట్రపతి శాసనాధికారం ద్వారా 4) అత్యవసర పరిస్థితుల్లో

106. రాజ్యాంగ సభకు సభ్యులను ఎప్పుడు ఎన్నుకున్నారు?

1) 1946 2) 1947 3) 1948 4) 1949

107. రాజ్యాంగ సభ డ్రాఫ్టింగ్ కమిటీలో అంబేద్కర్‌ను ఏ హోదాలో నియమించారు?

1) సలహాదారుగా 2) కార్యదర్శిగా 3) రాష్ట్రపతిగా 4) అధ్యక్షుడిగా

108. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును మనం ఏవిధంగా జరుపుకుంటున్నాం?

1) స్వాతంత్ర్య దినోత్సవం 2) గణతంత్ర దినోత్సవం

3) గాంధీ జయంతి 4) బాలల దినోత్సవం

109. భారత రాజ్యాంగం 'స్వచ్ఛమైన సమాఖ్య వ్యవస్థ' లేదా 'కేంద్ర వ్యవస్థ' కాదు అని చెప్పింది ఎవరు?

1) ఆస్టిన్ 2) డైసీ 3) వేర్ 4) జెన్నింగ్స్

110. ఇండియా 'రాష్ట్రాల సమాఖ్య' అని రాజ్యాంగంలో ఎక్కడ పేర్కొన్నారు?

1) పీఠిక 2) 1వ అధికరణ 3) 2వ అధికరణ 4) 4వ అధికరణ

111) రాజ్యాంగంలోని మొత్తం షెడ్యూలు ఎన్ని?

1) ఎనిమిది 2) పది 3) తొమ్మిది 4) పన్నెండు

112. రాజ్యాంగంలోని ఏ భాగంలో 'పౌరసత్వం' గురించి పేర్కొన్నారు?

1) 1వ భాగం 2) 2వ భాగం 3) 3వ భాగం 4) 4వ భాగం

113. ప్రాథమిక హక్కులను ఏ సవరణ ద్వారా పొందుపరిచారు?

1) 25 2) 44 3) 42 4) 24

114. పౌరసత్వ చట్టం ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?

1) 1955 2) 1950 3) 1952 4) 1954

115. రాజ్యాంగంలోని 51-ఎ అధికరణ దేనికి సంబంధించింది?

1) కేంద్ర-రాష్ట్రాలు 2) ప్రాథమిక హక్కులు

3) ఆదేశిక సూత్రాలు 4) ప్రాథమిక బాధ్యతలు

16. 'లా' అంటే శాసనాధికారం, ఆర్డర్, బై లా, రూల్, రెగ్యులేషన్, ప్రకటన, ఆచారం లేదా యూసేజ్ అని తెలిపే అధికరణ ఏది?

1) 12 2) 13 (3) (ఎ) 3) 19 (1) (2) 4) 39 (బి), (సి)

117. రాజ్యాంగంలో 'స్టేట్' అని ఇచ్చిన నిర్వచనం దేనికి వర్తించదు?

1) న్యాయస్థానం 2) పరిపాలన విభాగం 3) చట్టసభ 4) కార్పొరేషన్

118. రాజ్యాంగంలో 36 నుంచి 51 వరకు ఉన్న అధికరణలు ఏ భాగంలో ఉన్నాయి?

1) పౌరసత్వం 2) ప్రాథమిక చట్టాలు

3) ఆదేశిక సూత్రాలు 4) ప్రాథమిక బాధ్యతలు

119. భారతదేశంలో అధికశాతం నిరక్షరాస్యులు రాజకీయ అజ్ఞానులు కావడంతో కింది ఏ అంశం రాజ్యాంగ ప్రకారం వర్తించదు?

1) విభజన సిద్ధాంతం 2) గ్రహణ సిద్ధాంతం
3) వేరుచేసే విధానం 4) ఉల్లంఘన సూత్రం

120. 31వ అధికరణ కల్పించిన ఆస్తిహక్కును ఏ సవరణ రద్దుపరచింది?

1) 40వ 2) 42వ 3) 44వ 4) 74వ

121. రాజ్యాంగం 9వ షెడ్యూలులోని చట్టాల చెల్లుబాటును ఏ అధికరణ ప్రకారం ప్రశ్నించకూడదు?

1) 31 (ఎ) 2) 31 (డి) 3) 31 (సి) 4) 31 (బి)

122. ముందు జాగ్రత్త చర్య కోసం కాకుండా ఏదైనా చట్టం ప్రకారం ఎవరినైనా అరెస్టు లేక డిటెన్షన్ చేసే అధికారం ఏ అధికరణ కల్పిస్తుంది?

1) 21 2) 21 (1), (2) 3) 22 (3), (4) 4) 22 (4), (5)

123. షెడ్యూల్డు కులాలు, తెగలకు బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను కల్పించే 16(4-బి) అధికరణను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు?

1) 74 2) 75 3) 80 4) 81

124. 17వ అధికరణ దేన్ని నిషేధిస్తుంది?

1) బాలకార్మిక వ్యవస్థ 2) పని దోపిడి 3) అస్పృశ్యత 4) బానిస వ్యవస్థ

125. అసోసియేషన్స్‌గా ఏర్పడే ప్రాథమిక హక్కు ఎవరికి వర్తించదు?

1) మిలిటరీ వారికి 2) పోలీసు సిబ్బందికి
3) పౌరులకు 4) ప్రభుత్వ ఉద్యోగులకు

126. ప్రాథమిక హక్కుల్లో ప్రస్తుతం దేన్ని ప్రాథమిక హక్కుగా పరిగణించరు?

1) వాక్ స్వాతంత్రం 2) ఆస్తిహక్కు
3) పత్రికా స్వేచ్ఛ 3) అసోసియేషన్ ఏర్పాటు

127. రాజ్యాంగంలో 'ద్వంద్వ శిక్ష'ను ఏ అధికరణ నిషేధిస్తుంది?

1 19 (1) (సి) 2) 15 (4) 3) 20 (2) 4) 21

128. నేరారోపిత వ్యక్తిని బలవంతంగా తానే నేరం చేసినట్లు ఒప్పించడాన్ని ఏమంటారు?

1) నోరు నొక్కడం 2) ద్వంద్వ శిక్షార్హుడనడం
3) కుట్ర ద్వారా చంపే ప్రయత్నం 4) బలవంతంగా ఒప్పించడం

129. రాజ్యాంగం ప్రసాదించిన జీవించే హక్కు, స్వేచ్ఛను ఏ అధికరణ ద్వారా మినహాయించవచ్చు?

1) 21 2) 22 3) 19 4) 20

130. రాజ్యాంగంలోని 23వ అధికరణ దేన్ని నిషేధిస్తుంది?

1) అంటరానితనం 2) మనుషులతో వ్యాపారం

3) అధిక రుసుము 4) బాలకార్మిక వ్యవస్థ

131. ఏ వయసులోపు పిల్లలను కర్మాగారాల్లో లేదా ప్రమాదానికి గురికాగల ఉద్యోగాల్లో నియమించకూడదు?

1) 12 2) 8 3) 14 4) 18

132. మతపరమైన ప్రార్థనలు పాటించే విద్యాసంస్థలు ప్రభుత్వ నిధులతో నడిచేటప్పుడు అన్యమతస్థులకు స్వేచ్ఛను రాజ్యాంగంలోని ఏ అధికరణ కల్పిస్తుంది?

1) 25 2) 26 3) 27 4) 28

133. ప్రాథమిక హక్కుల అమల్లో పార్లమెంటుకు మార్పు చేసే అధికారం ఎవరి విషయంలో జరుగుతుంది?

1) దేశ రక్షక దళాలు 2) విదేశాలు 3) పౌరులు 4) నేరస్థులు

134. ఆడ, మగ వ్యత్యాసం లేకుండా ఒకే పనికి ఒకే జీతం అని ఏ అధికరణ తెలియజేస్తుంది?

1) 39 (b) 2) 39 (c) 3) 39 (a) 4) 39 (e)

135. ఆదేశిక సూత్రాల్లోని 38వ అధికరణ ఉద్దేశం

1) స్త్రీల సంక్షేమం 2) ప్రజల సంక్షేమం

3) పిల్లల సంక్షేమం 4) రిజర్వేషన్లు వర్తించేవారి సంక్షేమం

136. పిల్లలను దోపిడీ నుంచి కాపాడి వారికి స్వేచ్ఛ, గౌరవం అందించే అధికరణ ఏది?

1) 38 (2) 2) 48 (ఎ) 3) 37 4) 39 (బి)

137. పేదలకు సమాన, ఉచిత న్యాయం అవకాశాలను రాజ్యాంగంలో ఏ అధికరణం ద్వారా కల్పించారు?

1) 42 2) 25 3) 44 4) 39

138. కార్మిక వ్యవస్థలో కార్మికులను పెత్తందార్లుగా నియమించడంలో ఉద్దేశం -

1) స్త్రీ సంక్షేమం 2) కార్మిక సంక్షేమం

3) శిశు సంక్షేమం 4) వికలాంగుల సంక్షేమం

139. రాజ్యాంగంలోని 21 (ఎ) అధికరణ ప్రకారం 6 నుంచి 14 ఏళ్లలోపు పిల్లలకు 'ఉచిత నిర్బంధ విద్య' హక్కును ఏ సవరణ ద్వారా కల్పించారు?

1) 86 2) 85 3) 84 4) 82

140. పౌరులు పాటించాల్సిన ప్రాథమిక బాధ్యతలు గతంలో ఎన్ని?

1) ఎనిమిది 2) పది 3) పన్నెండు 4) పదిహేను

141. రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకుంటారు?

1) ప్రజలు 2) పార్లమెంటు సభ్యులు

3) ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు 4) రాష్ట్ర శాసనసభ సభ్యులు

142. ఏ హోదా కలిగిన వ్యక్తిని రాజ్యసభకు అధ్యక్షుడిగా నియమిస్తారు?

1) స్పీకరు 2) ప్రధాన న్యాయమూర్తి

3) రాష్ట్రపతి 4) ఉప రాష్ట్రపతి

143. ఏ అధికరణ ద్వారా రాష్ట్రపతికి శిక్షలను ఉపసంహరించడం, నిలిపివేయడం, తగ్గించడం, మార్పు చేసే అధికారం ఉంటుంది?

1) 70 2) 71 3) 72 4) 74

144. అటార్నీ జనరల్‌గా నియమించబోయే వ్యక్తికి ఏ అర్హతలు ఉండాలి?

1) హైకోర్టు జడ్జి 2) సుప్రీంకోర్టు జడ్జి

3) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి 4) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

145. 'కౌన్సిల్ ఆఫ్ స్టేట్' సభ్యుడి కనీస వయసు ఎంత?

1) 35 2) 30. 3) 25 4) 20

146. రాజ్యాంగంలోని 136వ అధికరణ ద్వారా సుప్రీంకోర్టుకు సంక్రమించే అధికారం -

1) ఉన్నటువంటి హక్కు 2) అప్పీలు అధికారం

3) రిట్ అధికారం 4) ప్రత్యేక అనుమతితో అప్పీలు అధికారం

147. విశాఖ vs. స్టేట్ ఆఫ్ రాజస్థాన్ కేసులో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఎవరి కోసం?

1) పిల్లల నియామకం 2) ప్రమోషన్‌లకు రిజర్వేషన్

3) మహిళా ఉద్యోగులను వేధించడం 4) బేగర్ రద్దు

148. మత, తెగ, కుల, లింగ వివక్ష, ప్రాంతీయ వ్యత్యాసాలను ఏ అధికరణ నిషేధిస్తుంది?

1) 14 2) 15 3) 16 4) 17

149. కేశవానంద భారతి Vs. స్టేట్ ఆఫ్ కేరళ కేసులో సుప్రీం కోర్టు తీర్పు దేనికి సంబంధించింది?

1) బేసిక్ ఫీచర్ విషయం 2) కలరబుల్ శాసనం

3) ఏర్పాటువాదం 4) సంఘర్షణవాదం

150. కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులను తొలగించడం, ఉన్న పదవిని దిగజార్చడం లాంటి విషయాల్లో ఏ అధికరణ రాజ్యాంగ రక్షణ కల్పిస్తుంది?

1) 309 2) 310 3) 311 4) 312

జవాబులు

1-2; 2-2; 3-1; 4-4; 5-3; 6-2; 7-1; 8-1; 9-3; 10-2; 11-1; 12-2; 13-3; 14-1; 15-1; 16-3; 17-3; 18-1; 19-1; 20-3; 21-4; 22-1; 23-2; 24-3; 25-1; 26-3; 27-2; 28-1; 29-1; 30-1; 31-2; 32-2; 33-3; 34-1; 35-1; 36-2; 37-1; 38-*; 39-3; 40-2; 41-3; 42-4; 43-4; 44-1; 45-4; 46-2; 47-1; 48-4; 49-2; 50-4; 51-3; 52-3; 53-2; 54-4; 55-2; 56-1; 57-2; 58-1; 59-2; 60-1; 61-1; 62-1; 63-4; 64-1; 65-4; 66-1; 67-2; 68-4; 69-3; 70-3; 71-2; 72-3; 73-4; 74-1; 75-3; 76-2; 77-4; 78-3; 79-2; 80-4; 81-3; 82-2; 83-4; 84-1; 85-3; 86-4; 87-3; 88-1; 89-2; 90-2; 91-2; 92-3; 93-2; 94-4; 95-2; 96-3; 97-4; 98-3; 99-3; 100-4; 101-2; 102-3; 103-1; 104-4; 105-2; 106-1; 107-4; 108-2; 109-3; 110-1; 111-4; 112-2; 113-3; 114-1; 115-4; 116-3; 117-2; 118-3; 119-4; 120-3; 121-4; 122-2; 123-4; 124-3; 125-1; 126-2; 127-3; 128-4; 129-1; 130-2; 131-3; 132-4; 133-1; 134-3; 135-2; 136-4; 137-4; 138-2; 139-1; 140-2; 141-3; 142-4; 143-3; 144-2; 145-2; 146-2; 147-3; 148-2; 149-1; 150-4.